ప్రజాశక్తి

సోమవారం 17 ఏప్రిల్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు

మాజీ సిఎం చంద్రబాబు

బహిరంగ సభకు ఏర్పాట్ల పరిశీలన

- పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమైన తెలుగుదేశం నేతలు
- మార్కాపురంలోనే జన్మదిన వేడుకలు జరుపుకోనున్న టిడిపి అధినేత

ప్రజాశక్తి-మార్కాపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు మార్కాపురం డివిజన్‌లో పర్యటించనున్నారు. అత్యధిక సమయం మార్కాపురంలో గడపనున్నారు. చంద్రబాబు 73వ జన్మదిన వేడుకలు కూడా మార్కాపురంలో జరుపుకోబోతున్నారు.

ఈ నేపథ్యంలో టిడిపి యంత్రాంగం మార్కాపురంపై దృష్టి సారించింది. మార్కాపురంలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు, భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ఆ పార్టీ ముఖ్య నేతలు సన్నాహాలు ప్రారంభించారు. ఆదివారం నాడు ఆ పార్టీ జిల్లా నేతలంతా మార్కాపురంలో పర్యటించారు. స్థానిక ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల మైదానం చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించేందుకు, శ్రీసాయి బాలాజీ హైస్కూల్ నందు చంద్రబాబు బస చేసే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మాజీ సిఎం చంద్రబాబు 19వ తేదీ రాత్రికి మార్కాపురం చేరుకుంటారు. 20వ తేదీ ఉదయం 10:30 గంటలకు చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ▶ 2లో

పేనుబంక..నష్టాలు వదలక..

- ఒక్కో చెట్టు ఒక్కోరకంగా ఉన్న 'మామిడి'
- ఖర్చులు పెరిగినా దిగుబడి రాని వైనం
- మామిడి రైతును పట్టిపీడిస్తున్న తెగుళ్లు



పూతలో ఉన్న మామిడి చెట్లు



మందులు కొడుతున్న దృశ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మామిడి చెట్లకు పట్టిన పేనుబంక కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. రకరకాలుగా ఉన్న వాతావరణంతో రకరకాల మందులు వాడి.. ఖర్చులు పెరిగి తల్లడిల్లిపోతున్నారు. ఈ సంవత్సరం ఒక్కో చెట్టు ఒక్కొక్క రకంగా ఉండటంతో పెట్టిన పెట్టుబడి రాదేమోనని తలలు పట్టుకుంటున్నారు. వాతావరణ మార్పు కారణంగా వచ్చే సమస్యలతో మామిడి రైతుకు ఖర్చులు పెరుగుతున్నాయి. కానీ దిగుబడి ఆశాజనకంగా ఉంటుందా.? అంటే ప్రస్తుత పరిస్థితిని బట్టి.. ఆ ఆశ కూడా రైతుల్లో కనిపించడం లేదు.

శింగరాయకొండ మండలంలో సుమారు 1500 ఎకరాల మామిడి తోటలు ఉన్నాయి. ఎక్కువగా శానంపూడి, కనుమళ్ల, పాత శింగరాయకొండ, సోమరాజుపల్లి, పాకల గ్రామాల్లో తోటలున్నాయి. వీటిలో కనుమల్ల, శానంపూడి గ్రామ పంచాయతీల్లోనే మామిడి తోటలు అధికంగా ఉన్నాయి. ఈ మామిడి తోటలో ఈ సంవత్సరం పరిస్థితి దారుణంగా ఉందని రైతులు చెబుతున్నారు. పూత పోసినప్పటి నుంచి అన్నీ కష్టాలేనని రైతు చెప్తున్నారు. పూత పూసినప్పటి నుంచి పేనుబంక తోటలపై వాలిపోయి ఇబ్బందులకు గురయ్యామని అంటున్నారు. కాయలు వచ్చిన తర్వాత కూడా కష్టాలు ఉన్నాయన్నారు. కాయలపై మచ్చలు రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. మే నెలలో మార్కెట్లోకి కాయలు వస్తే ఆ నల్లటి మచ్చల వల్ల ఇబ్బందులు పడతామని రైతులు చెప్తున్నారు. మామిడి తోటల్లో కొన్ని చెట్లకు విపరీతంగా కాయలు కాయగా.. మరికొన్ని చెట్లకు అసలు కాయలేని పరిస్థితి ఇప్పటికీ ఉందన్నారు. మరికొన్ని మామిడి చెట్లకు ▶ 2లో

'మెప్మా'లో మెక్కేస్తున్నారు..!

- బాపట్ల జిల్లాలోని 'సంస్థ'లో బ్యాంకర్ల సహకారంతో అక్రమాలు
- గతంలో చీరాల మెప్మాలో రూ.కోటికి పైగా దారిమళ్లిన వైనం
- ఇప్పుడు రేపల్లెలో నకిలీ సంఘాల పేరుతో బ్యాంకుల ద్వారా రూ.కోటిన్నర స్వాహా!
- ఆర్పీలు, సివోలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా)లో ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం అవినీతికి ఆస్కారమిస్తోంది. కొందరు రీసోర్సుపర్సన్స్ (ఆర్పీలు), కమ్యూనిటీ ఆర్గనైజర్ల (సివోలు) ద్వారా పెద్దఎత్తున నిధులు దారిమళ్లుతున్నాయి. పట్టణాల్లో ఉన్న పేద మహిళల కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచేందుకు అమలు చేస్తున్న పథకాల అమలుకు తోడ్పాటునందించాల్సిన ఆర్పీలు, సివోలు కొందరు నకిలీ పొదుపు గ్రూపులను సృష్టించి.. అక్రమ మార్గాల్లో బ్యాంకు రుణాలు పొందడం, పలు ప్రభుత్వ పథకాలను దారిమళ్లించి సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారింది. బ్యాంకర్ల సహకారంతో పలు మార్గాల్లో యథేచ్ఛగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి.

బాపట్ల జిల్లాలో రేపల్లె, చీరాల, అద్దంకి, బాపట్ల పురపాలక సంఘాల పరిధిలో పట్టణ పొదుపు సంఘాలున్నాయి. రేపల్లె మెప్మాలో కొందరు ఆర్పీలు నకిలీ పొదుపు సంఘాల ద్వారా పట్టణంలోని పలు బ్యాంకుల్లో రూ.కోటీ 30 లక్షల మేర రుణాలు పొంది స్వాహా చేశారన్న ఆరోపణలపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. మెప్మాలో ఉన్న పొదుపు గ్రూపులను గతంలో ఆన్‌లైన్ చేయకపోవడంతో ఒకే గ్రూపు వారి పేరుతో పలు బ్యాంకుల్లో రుణాలు పొందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తరువాత అన్ని పొదుపు సంఘాలను ఆన్‌లైన్ చేయాలన్న ఆదేశాలు వచ్చాయి. అయినప్పటికీ ఇంకా ఆన్‌లైన్ చేయని సంఘాలున్నాయి. ఆన్‌లైన్ చేసినప్పటికీ ఒక బ్యాంక్‌లో రుణం తీసుకున్న సంఘాలకు ఇతర బ్యాంకుల్లోనూ రుణాలిస్తున్నారు. బ్యాంకుల మధ్య నెలకొన్న పోటీని కొందరు ఆర్పీలు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. పలు నకిలీ పొదుపు సంఘాలను సృష్టించి అక్రమంగా రుణాలు పొందుతున్నారు. రేపల్లె మెప్మాలో అదే జరిగింది. పలు గ్రూపులకు వడ్డీ, రుణ మాఫీ పథకం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మును దిగమింగారు. ఆర్పీలు, సివోలు, బ్యాంకు అధికార సిబ్బంది పరస్పర సహకారంతో రూ.3 కోట్ల మేర రుణాలు పక్కదారి పట్టాయి. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరుగుతోంది. ఇప్పటికే ముగ్గురు సివోలకు మెమోలు ఇచ్చారు.

బాపట్ల మెప్మాలో కూడా ఇదే తరహాలో నకిలీ పొదుపు సంఘాల పేరుతో రుణాలు పొందినట్లు వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. గత నవంబరులో పట్టణంలోని జగనన్న కాలనీల్లో పొదుపు సంఘాలలోని గృహ లబ్ధిదారులకు పొదుపు సొమ్మును అదనపు రుణంగా ఇచ్చారు. త్వరితంగా గృహాల నిర్మాణాల కోసం ఇలా రుణాలిచ్చారు. అయితే ఈ సొమ్ములో కూడా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అద్దంకి పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా మార్టు ఏర్పాటు చేశారు. దీని నిర్వహణలోనూ అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అత్యధిక పొదుపు సంఘాలు ఉన్న చీరాల మెప్మాలో చోటు చేసుకుంటున్న అవకతవకలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. ఇక్కడ రికార్డు స్థాయిలో పొదుపు సంఘాలకు చెందిన సొమ్ము పలు మార్గాల్లో గతంలో స్వాహా అయ్యింది. ఇప్పుడు కూడా అదే తంతు జరుగుతోంది. పొదుపు సంఘాల ద్వారా పొందే రుణాలు, వైఎస్‌ఆర్ చేయూత, సున్నా వడ్డీ, ఆసరా, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు ఇలా అన్నిట్లోనూ సొమ్ము పక్కదారి పడుతోంది. చీరాల పట్టణంలోని ఒక సమాఖ్య రీసోర్సుపర్సన్ (ఆర్పీ) సంఘ సభ్యుల నుంచి నెలవారీ సొమ్ము వసూలు చేసి స్త్రీ నిధి ▶ 2లో

ప్రకాశం జిల్లాకు

చంద్రబాబు చేసిందేమీ లేదు..

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



మంత్రి సురేష్

టిడిపి ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జిల్లాకు గానీ, పశ్చిమ ప్రాంత ప్రజలకు గానీ చేసిందేమీ లేదని, ఆయన ఏ ముఖం పెట్టుకొని మరలా పశ్చిమ ప్రాంతానికి వచ్చి ప్రజలను ఓట్లు అడుగుతాడో అర్థం కావడం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. ఆదివారం ఒంగోలులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దొనకొండను ఇండస్ట్రీయల్ కారిడార్ చేస్తానని, రామాయపట్నం పోర్టు తెస్తానని, వెలుగొండను పూర్తి చేస్తానని తన ఐదేళ్ల పాలనలో చంద్రబాబు జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఆయన సిఎంగా ఉన్నప్పుడు జిల్లాకు ఎన్నిసార్లు వచ్చాడు..? ఎన్ని హామీలు ఇచ్చాడు..? వాటిలో ఎన్ని నెరవేర్చాడో.! చెప్పి జిల్లా పర్యటనకు వస్తే బాగుంటుందని హితవు పలికారు. జిల్లాకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని, ఆ ప్రాజెక్టును మొదలు పెట్టింది అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ అని గుర్తు చేశారు. ఆయన బిడ్డగా జగన్‌మోహన్‌రెడ్డి దాన్ని పూర్తి చేసి ఈ ఏడాది చివరికి జాతికి అంకితం చేస్తారని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుపై చంద్రబాబు మాయమాటలు ప్రజలు నమ్మరని చెప్పారు. ప్రాజెక్టును సంక్రాంతికి పూర్తి చేస్తా.. జనవరికి పూర్తి చేస్తా...! అని చెప్పి ఎప్పటికప్పుడు తన ఐదేళ్ల పాలనలో వెలిగొండను గాలికొదిలేసిన వ్యక్తి చంద్రబాబు అని చెప్పారు. ఆయన కాకమ్మ కబుర్లు ప్రజలు వినే పరిస్థితి లేదని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రకాశం / బాపట్ల
2
సోమవారం 17 ఏప్రిల్ 2023

శిథిలావస్థలో తాగునీటి ట్యాంకు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని మిన్నేకల్లు గ్రామంలో రెండు సంవత్సరాలుగా తాగునీటి పథకం మూలన పడింది. దీంతో గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మూడు వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. గ్రామానికి ఆనుకుని వాగు ఒకటి, గ్రామానికి కిలోమీటర్ దూరంలో సాగర్ నీటి కాలువ, ఇవి అన్ని ఉన్నా, గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్‌ల వద్ద క్యాను ఐదు రూపాయలు ఇచ్చి కొనాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. తాగునీటి పథకానికి ఉపయోగించిన ఫిల్టర్ బెడ్‌లలో పిచ్చి మొక్కలు మొలిచాయి. గ్రామంలో వేసిన కుళాయిలు అలంకారప్రాయంగా మిగిలాయి. పైపులైన్లు అన్ని శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికైనా గ్రామ సర్పంచి, పంచాయతీ అధికారులు స్పందించి నిలిచిపోయిన గ్రామీణ తాగునీటి పథకాన్ని తిరిగి పునర్నిర్మించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




మిన్నేకల్లు గ్రామంలో శిథిలావస్థకు చేరిన తాగునీరు వాటర్ ట్యాంక్, కొళాయి

మాజీ సిఎం చంద్రబాబు
బహిరంగ సభకు ఏర్పాట్ల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా సర్వమత ప్రార్ధనల్లో పాల్గొంటారు. ఆ తరువాత మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 4:30 గంటల వరకు విశ్రాంతిలో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు మార్కాపురం కోర్టు సెంటర్ నుంచి రోడ్ షో నిర్వహిస్తారు. ఎస్‌వికెపి కళాశాలలో 6 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. బహిరంగ సభ తరువాత రాత్రి బస కూడా మార్కాపురం లోనే ఉంటుంది. 21వ తేదీ ఉదయం యర్రగొండపాలెం బయలుదేరుతారు. మాజీ సిఎం చంద్రబాబు ఎక్కువ సమయం మార్కాపురంలో గడుపుతున్న నేపథ్యంలో ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎక్కడ ఎలాంటి లోపం తలెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు. పార్టీ క్యాడర్ అంతా చంద్రబాబు పర్యటన విజయవంతం అయ్యేందుకు పనిచేయాలని పురమాయిస్తున్నారు. ఆది వారం ఆ పార్టీ నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌చార్జి బిసి జనార్ధన్‌రెడ్డితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయ్‌కుమార్‌లతో పాటు దామచర్ల సత్య తదితరులు చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించే ఎస్‌వికెపి కళాశాలను పరిశీలించారు. బస చేసేందుకు నిర్ణయించిన సాయి బాలాజీ హైస్కూల్‌ను సందర్శించారు. ఏర్పాట్లు ఎలా ఉండాలనే దానిపై చర్చించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎందుకు వస్తున్నారంటూ... మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడటం సరికాదని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హితవు పలికారు. మంత్రిగా ఉండీ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేనిది మీరని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే జిల్లాగా మార్కాపురం ఏర్పాటువుతుందని చెప్పి... ఆ తరువాత జిల్లా ఊసెత్తలేదన్నారు. ఈ ప్రాంతానికి మీరేం చేశారో... తామేం చేశామో చర్చకు సిద్ధమేనా? అంటూ కందుల నారాయణరెడ్డి సవాల్ విసిరారు.

'మెప్మా'లో మెక్కేస్తున్నారు.!

(మొదటిపేజీ తరువాయి)

ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. విచారణలో సదరు సమాఖ్య నుంచి రూ.6,91,584 మేరకు నిధులు దారి మళ్లినట్లు ధృవీకరించారు. సదరు ఆర్‌పి కూడా తాను నిధులు వాడుకున్నానని అంగీకరించారు. కానీ ఆర్‌పిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. గతంలో చీరాల మెప్మా లోని మహిళా గ్రూపుల్లో కోటి రూపాయలకు పైగా నిధులు దారి మళ్లినట్లు విచారణలో తేలింది. అప్పటి మెప్మా మిషన్ డైరక్టర్ పి చిన తాతయ్య విచారణ కోసం డిఆర్‌డిఎ, వెలుగు ప్రాజెక్టు లోని వారితో 15 టీమ్‌లను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపారు. ఈ విచారణలో చీరాల మెప్మాలో రూ.కోటి ఒక లక్షా 93 వేల నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించారు. చీరాల మెప్మాలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్న 25 మంది ఈ మొత్తాన్నీ తమ సొంతానికి వాడుకున్నట్లు నిగ్గుతేల్చారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారందరిపై చర్యల కోసం ఆదేశాలిచ్చారు. నిధుల దుర్వినియోగం చేసిన వారందరూ ప్రస్తుతం ప్రకాశం, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలూ ఉండటం లేదు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి మెప్మా విభాగానికి రెగ్యులర్ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నియామకం జరగలేదు. ఇన్‌ఛార్జీ పీడీలు పట్టించుకోవడం లేదు. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న కారణంగా జిల్లా మెప్మాలో పొదుపు సంఘాల నిధుల దుర్వినియోగం యథేచ్ఛగా జరుగుతోంది.

టిడిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్: మండలంలోని మైనంపాడులో గ్రామ టిడిపి, మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆళ్ల మురళీకృష్ణ (యుఎస్ఎ) సహకారంతో ఆదివారం రాత్రి ముస్లిములకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే విజయ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

టిడిపి హయాంలోనే అభివృద్ధి: ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, నాటి ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించి నియోజకవర్గానికి రూ.1400 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం ఇంచార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి వెల్లడించారు. రాచర్ల మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిమిత్తం ఈ నెల 19న గిద్దలూరుకు విచ్చేయనున్న చంద్ర బాబుకు ఘన స్వాగతం, కార్యక్రమ విజయవంతానికి ముందస్తు ఏర్పాట్లు, కార్యకర్తల తరలింపు తదితర అంశాలపై చర్చించారు. గిద్దలూరు నియోజకవర్గం సమగ్రా భివృద్ధికి పాటుపడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు గిద్దలూరుకి వస్తున్న సందర్భంగా పెద్ద తరలివచ్చి ఘన స్వాగతంతో కతజ్ఞతలు తెలుపుదామని అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ జీవనేశ్వరరెడ్డి, బీసీ సెల్ నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, ఎస్‌సి సెల్ నాయకులు సంజీవయ్య, దివాకర్, టీడీపీ ముఖ్య నాయకులు హాఫీజ్‌ఖాన్, కాశిరెడ్డి, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేనుబంక..నష్టాలు వదలక..

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు పూత రావటం మొదలవుతుందని చెబుతున్నారు. ఇలా ఉండటం వల్ల ఏ చెట్టుకి ఏ మందు వాడాలో తెలియని పరిస్థితుల్లో మామిడి రైతు ఉన్నారు. ప్రస్తుతం ఒకే తోటలో ఓ చెట్టుకు కాయ, మరో చెట్టుకు పూత, ఇంకో చెట్టు ఖాళీగా ఉండటంతో కౌలుకు తీసుకునేందుకు కూడా రైతులు ముందుకు రాని పరిస్థితి ఈ సంవత్సరం ఏర్పడింది. విపరీతంగా ఉన్న ఈ పేను బంక వల్ల మామిడి ఆకు నల్లగా పోయి చెట్టు మొత్తం నలుపునకు తిరిగిపోతుందని.. ఆ నేపథ్యంలోనే అది కాయకు తగిలి కాయ సైతం నల్లగా వస్తుందని చెబుతున్నారు.

పేనుబంకతో ఇబ్బందులు

కౌలు రైతు గోత్తుల వెంకటేశ్వర్లు

ఈ సంవత్సరం కౌలుకి మామిడి తోటలు తీసుకున్న రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నష్టాల్లో కూరుకుపోతున్నాం. కనుమళ్ల, శానంపూడి ప్రాంతాల్లో 70 ఎకరాలు కౌలుకు తీసుకున్నాం. ఓ చెట్టుకి కాయలు వస్తే మరో చెట్టుకి రాని పరిస్థితి ఉంది. పేనుబంక వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నాం. కౌలుకు తీసుకున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎకరాకు ఇప్పటికే రూ.లక్షలు ఖర్చయ్యింది. పేనుబంక వల్ల ఖర్చు పెరిగే అవకాశం కూడా ఉంది.

9 సార్లు మందులు కొట్టాం

రైతు కృష్ణ

మామిడి రైతు పరిస్థితి ఎప్పుడు లేనంత దారుణంగా ఈ సంవత్సరం ఉంది. రకరకాల తెగుళ్ళు మామిడి మీద ప్రభావం చూపడంతో బాగా నష్టం వాటిల్లింది. నాకు 5 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏడు సార్లు మందు కొట్టే వాళ్లమని, ఈ సంవత్సరం తెగుళ్ళ వల్ల ఇబ్బందులు పెరిగాయి. ఇప్పటికి తొమ్మిది సార్లు మందులు కొట్టాం. ఒక ఎకరాకు లక్ష రూపాయల చొప్పున ఖర్చవుతోంది. కానీ తోటల్లో చూస్తే మామిడి కాపు లేని పరిస్థితి ఉంది.

చెత్త సేకరణ వాహనాలు రాక ఇబ్బందులు

ప్రజాశక్తి-కొమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు పట్టణంలో చెత్త సేకరించే వాహనాలు తమ ప్రాంతాలకు సరిగా రాక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని అంటున్నారు. కొమరోలు పట్టణంలో ప్రతిరోజు ఉదయం చెత్త సేకరించి వాహనాలు వస్తూ ఉంటాయి. గత కొద్ది రోజులుగా ఎన్టీఆర్ నగర్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాలు, ఎమ్మార్వో ఆఫీసు రోడ్డు పరిసర ప్రాంతాలలో చెత్త సేకరణ వాహనాలు రాకపోవడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరిగా స్పందించడం లేదని అంటున్నారు. ముఖ్యంగా పట్టణంలో నివసిస్తున్నవారు చెత్త ఎక్కడ వేయాలో అర్థం కాక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతిరోజూ చెత్త సేకరణ వాహనాలు పంపించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని అడవులదీవి సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు, అన్నారు. మండలంలోని అడవులదీవి గ్రామంలో ఆదివారం సునయన హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట రవి, గ్రామ ప్రజలు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న దృశ్యం



టిడిపిలో చేరిన కార్యకర్తలు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మండలంలోని మైనంపాడు గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. గ్రామ టిడిపి నాయకులు పెరుగు రాము, ఆళ్ల రంగయ్య, ఆళ్ల ఆంజనేయులు, ఈర్ల శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్ కుమార్ మండల టీడీపీ అధ్యక్షుడు ఎం హరిబాబు సమక్షంలో వారు టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన వల్లూరి దామోదర్‌రావు, వల్లూరి ఏడుకొండలు, వల్లూరి రమేష్, పి రామారావు, పి వీరాస్వామి తదితరులు టిడిపిలో చేరారు.

గంజాయి విక్రయిస్తే ఉపేక్షించం: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో గంజాయి వంటి మాదక ద్రవ్యాలు విక్రయించినా, రవాణా చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. చీరాల మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే దేవర తిరుపతయ్య అలియాస్ లడ్డు చీరాల పరిసర ప్రాంతాల్లో గత రెండు సంవత్సరాలుగా గంజాయి అమ్ముతున్నాడు. చీరాల మొదటి పట్టణ, రెండో పట్టణ పోలీసు స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదు చేసినప్పటికీ తన నేర ప్రవృత్తి మార్చుకోకుండా గంజాయి విక్రయాలు చేస్తుండడంతో అతనిపై పీడీ చట్టం ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలోని కొంతమంది స్వార్ధపరులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతూ యువతను, శ్రామికులను లక్ష్యంగా చేసుకొని మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నారన్నారు. అటువంటి వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించబోమన్నారు. ప్రజలకు, యువతకు తీవ్ర హాని కలిగించే, ప్రజా జీవితానికి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులలో నిందితులుగా



పలు గంజాయి కేసుల్లో నిందితుడు తిరుపతయ్యను పీడీ చట్టం ద్వారా జైలుకు తరలించిన పోలీసులు

ఉండి ప్రభుత్వ, పోలీస్ శాఖ ఆదేశాలను పాటించకుండా పదేపదే మాదకద్రవ్యాలను విక్రయిస్తూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతుంటారో అలాంటివారిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 20 మందిపై పీడీ చట్టం ప్రయోగించినట్లు తెలిపారు. అందులో నాటు సారా సంబంధిత కేసులలో ముద్దాయిలుగా ఉండి వారి ప్రవర్తనలో మార్పు రాని 13 మందిపై, అలాగే జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ముగ్గురు రౌడీషీటర్లపై, మాదకద్రవ్య సంబంధిత కేసులలో ముద్దాయిలుగా ఉండి పోలీస్ హెచ్చరికలను పాటించకుండా ప్రజా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న నలుగురిపై పీడీ చట్టం ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు. పోలీస్ శాఖపరంగా మాదక ద్రవ్యాలను జిల్లాలో పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి యువత నుంచి కూడా సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్నా, విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నారన్న సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్‌లైన్ నెంబర్ 8333813228 కు, ఎస్ఇబి టోల్‌ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

రాగి వైరు దొంగల అరెస్టు

ప్రజాశక్తి-సంతమాగులూరు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీల దొంగలను అరెస్టు చేసి, వారి నుంచి 67 కేజీల రాగి వైరును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎం లక్ష్మణ్, ఎస్ఐ ఎంవి శివకుమార్ తెలిపారు. ఆదివారం ఉద యం మండలంలోని ఏల్చూరు గ్రామ సమీపాన ఉన్న చెరువు దగ్గర ఎస్ఐ ఎంవి శివకుమార్ వాహనాలను తనిఖీ చేస్తుండగా, ముద్దాయిలు అద్దంకి పట్టణం ఇందిరానగర్‌కు చెందిన కనపర్తి వినోద్‌కుమార్, గరటయ్య కాలనీకి చెందిన సింహాద్రి రవి, సింగరకొండపాలేనికి చెందిన వెర్రిబోయిన ఏడుకొండలు అనువారు ఆటోలో నరసరావుపేటకు వెళుతూ, పోలీసులను చూసి ఒక సంచి పట్టుకుని ఆటో దిగారు. పోలీసులకు అనుమానాస్పదంగా వారు కనిపించడంతో వారిని విచారించగా, వారు అద్దంకికి చెందిన సురేష్ అని వ్యక్తితో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలు చేసినట్లు, 80 వేల రూపాయల విలువ గల 112 కేజీల రాగి వైరును చోరీ చేసినట్లు తెలిపారు. దానిలో 45 కేజీల రాగి వైరును అమ్ముకొని డబ్బులు పంచుకొని వాడుకున్నామని పేర్కొన్నారు. మిగతా 67 కేజీల రాగి వైరును ఆదివారం అమ్ముకునేందుకు నరసరావుపేటకు తీసుకువెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ



స్వాధీనం చేసుకున్న రాగి వైరుతో పోలీసులు

ముద్దాయిలు సంతమాగులూరు మండలంలోని పరిటాలవారిపాలెం, ఏల్చూరు, అద్దంకి మండలం చిన్న కొత్తపల్లి, కొంగపాడు, తాళ్లూరు మండలం తురకపాలెం, మాధవరం, తాళ్లూరు, దర్శి గ్రామ పొలాలలో గల కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి వాటిలోని రాగి వైరును దొంగిలించుకొని వెళ్లి, అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకునేవారని సీఐ లక్ష్మణ్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు సౌజన్యంతో దొంగలను పట్టుకున్నట్లు వారు తెలిపారు. త్వరగా దొంగలను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.



మరమ్మతులకు నోచని మోటారు

నీటి కోసం ప్రజల ఇబ్బందులు

మరమ్మతులకు గురైన మోటారు ● పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కొమరోలు

విద్యుత్ మోటారు మరమ్మతులకు గురై ప్రజల ఇబ్బంది పడుతున్న సంఘటన మండలంలోని దద్దవాడ పంచాయతీ పొట్టిపల్లె గ్రామంలో ఏర్పడింది. గ్రామంలోని ముదిరాజు బజారులో ఉన్న సింగిల్ ఫేస్ మోటారు మరమ్మతులకు గురై 20 రోజులైనా అధికారులు పట్టించుకోవట్లేదు. దీంతో కాలనీవాసులు దూరంగా ఉన్న ట్యాంకర్ దగ్గర నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. అక్కడ కూడా మూడు ఫేసుల కరెంటు ఉన్నప్పుడే నీళ్లు వస్తున్నాయని కరెంటు లేనప్పుడు నీటితో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ మొత్తానికి రెండు కోట్ల రూపాయల ఖర్చు చేసి నీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ ట్యాంకు కూడా నీరు రాకపోవడంతో ఆ ట్యాంకు కూడా నిరుపయోగంగా మారింది. ఓవర్ హెడ్ ట్యాంకు నీళ్లు రాకపోవడం, మరమ్మతుల గురైన సింగిల్ ఫేస్ మోటర్‌ను రిపేర్ చేయించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలం కావడంతో పశు పోషణకు అవసరమైన నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అందుబాటులోకి వైద్యం.. ఆరోగ్య సంక్షేమ వేదిక లక్ష్యం

ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచాల రమేష్ బాబు

ప్రజాశక్తి-పంగులూరు

పేదలకు అవసరమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురాటమే గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక లక్ష్యమని, ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచాల రమేష్‌బాబు అన్నారు. ఆదివారం పంగులూరులో గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రజాసంఘాల నాయకుడు రాయిని వినోద్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ, ప్రస్తుతం వైద్యం చాలా ఖరీదుగా మారిపోయిందని, వైద్యమంతా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో పేదలకు వైద్యం అందరిని ద్రాక్షగానే మిగిలిపోతుంది అని అన్నారు. శ్రమజీవులకు ఆరోగ్య సంరక్షణ లేకపోతే సమాజం క్షీణిస్తుందని, శ్రమజీవులను కాపాడుకునేందుకే, వారికి వైద్య సేవలు చేసేందుకే గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక ఆవిర్భవించింది అన్నారు. 2012 సంవత్సరం నుంచి ప్రారంభమైన ఈ వేదిక, గంగవరం ప్రాంత పరిసర గ్రామాలకు కూడా విస్తరించాలని ఉద్దేశంతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కువగా షుగర్, బీపీ, వ్యాధులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, కొంత వీటిపై అవగాహన లేకపోవడం వలన కూడా నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ నష్టాన్ని నివారించి ,ప్రజల్లో ఆరోగ్యపరమైన చైతన్యాన్ని తీసుకువచ్చి, వైద్యాన్ని తక్కువ ఖర్చులో అందరికీ అందుబాటులో తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం మాజీ కార్యదర్శి వై సిద్దయ్య మాట్లాడుతూ, ఆరోగ్య సంక్షేమ వేదిక హెల్త్ క్యాంపును మరింత ముందుకు తీసుకెళ్లేందుకు దాతలు సహకరించాలని, కొంతమంది వాలంటీర్లుగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. షుగర్, బీపీలతో బాధపడే ప్రతి వారికి గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక వైద్యసేవలు అందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందుకుతగ్గ సహకారాన్ని అందించాలని కోరారు. రాష్ట్ర కౌలు రైతు సంఘం మాజీ అధ్యక్షులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ.. మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ ప్రాంత ప్రజలు ఎప్పుడూ ముందుంటారు అని, అందరి సహకారంతో గంగవరం ప్రాంత ఆరోగ్య సంక్షేమ వేదిక అభివృద్ధి చెంది విస్తతమైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, మహిళా సంఘం నాయకురాలు రాయిని కృష్ణకుమారి, సునంద బాబు, గుర్రం జాషువా సాహిత్య ప్రచారదళ అధ్యక్షుడు రేపల్లె సాంబశివరావు (శివ), ల్యాబ్ టెక్నీషియన్ తలమాల ఏసుబాబు, గంట సుధాకర్, తానికొండ సుధాకర్, పి ఏలియా తదితరులు పాల్గొన్నారు.



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పూసపాడులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం పూసపాడులో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. పూసపాడుకు చెందిన కంకట సురేంద్ర ట్రాక్టర్ గడ్డివాము దగ్ధమైంది. పూసపాడు గ్రామంలోకి వచ్చేసరికి వరిగడ్డి వాముకు విద్యుత్ తీగలు తగలటంతో మంటలు వ్యాపించాయి. చీరాల అగ్నిమాపక సిబ్బంది పూసపాడు వచ్చి మంటలను అదుపు చేశారు. ట్రాక్టర్, ట్రక్కు, గడ్డి వాము కాలిపోగా మొత్తం రూ.3.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి జివి రామకృష్ణ వివరించారు.

మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా నాగమల్లి

ప్రజాశక్తి-అద్దంకి

బాపట్ల జిల్లాలో నూతనంగా జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీలో మెంబర్‌గా మండలంలోని గోవాడ గ్రామానికి చెందిన గెల్లా నాగమల్లిని నియమించారు. ఇందుకు సహకరించిన వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాగమల్లి మాట్లాడుతూ సహకరించిన కృష్ణ చైతన్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ ప్రజల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.



గెల్లా నాగమల్లికి నియామక పత్రాన్ని అందిస్తున్న బాచిన కృష్ణచైతన్య



వాల్ పోస్టర్లతో ప్రజాప్రతినిధులు

పెదపులివర్రులో 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు గ్రామం జీలుగువారిపాలెం ఆదివారం జగనన్న నువ్వే మా నమ్మకం, నువ్వే మా భవిష్యత్ అనే కార్యక్రమం జరిగింది. ఎంపిపి డివి లలితకుమారి ఇంటింటికీ తిరిగి వాల్‌పోస్టర్లు అంటించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులకు అందిన విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్వరరావు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 498వ నేత్రదానం జరిగింది. బొల్లాపల్లి గ్రామానికి చెందిన ముద్దన శ్రీనివాసరావు(60) మృతి చెందగా నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందకు వచ్చారు. అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లుకు సమాచారం అందించారు. గుంటూరు శంకర కంటి వైద్యులు బొల్లాపల్లి వచ్చి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు కుటుంబ సభ్యులు సాయి తేజస్విని, వేణుబాబు, వెంకట్రావులను రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అధ్యక్ష కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావులు అభినందించారు.

ఆర్‌బికేను సందర్శించిన జెసి శ్రీధర్

ప్రజాశక్తి-చీరాల

మండలంలోని గవినివారిపాలెం-1 ఆర్‌బికెను జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే విధానం గురించి అధికారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చిన దిగుబడులు గురించి విఎఎలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బికె ద్వారా ఎంత మోతాదులో ఎరువులు పంపిణీ చేశారో అనే విషయం గురించి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు రబీ 2022-23కు గోతాలు, ట్రాన్స్‌పోర్ట్, లేబర్ సౌకర్యాలు సమకూర్చు కోవాలని పాక్స్ అధికారులకు తెలియజేశారు. మరియు వీటికి గాను అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. చీరాల మునిసిపాలిటీ నుంచి వచ్చే మురుగునీరు బుర్లవారిపాలెం, గవినివారి పాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద కలవటం వలన సాగు భూమి బీడు భూమిగా 5వేల ఎకరాలలు తగు చర్యలు చేపట్టాలని అని రైతులు తెలిపారు. భూసార పరీక్షలు చేయించి పోషకాల నివారణకు పచ్చిరొట్ట పైర్లు ఉపయోగించాలని రైతులకు తెలియచేయాలని, భూసార పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌కె అబ్దుల్ సత్తార్, సివిల్ సప్లై డిఎస్‌ఓ విలియమ్స్, ఆర్‌డిఓ రవీంద్ర, తహశీల్దారు జె ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్‌బికే సిబ్బందితో మాట్లాడుతున్న జెసి శ్రీధర్

దయను పెంపొందించేదే రంజాన్ ఉపవాసదీక్ష

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కర్లపాలెం

శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలు పెంపొందించేదే రంజాన్ ఉపవాస దీక్ష అని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఆదివారం కర్లపాలెం మండలంలోని దండుబాట రోడ్డులోని మసీద్ వద్ద ముస్లిములకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మసీదుల్లో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత సంవత్సరం కరోనా కారణంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయలేకపోయమని అన్నారు. కానీ ఇమామ్, మౌజన్లకు రంజాన్ తోఫా అందజేశామన్నారు. ఈ సంవత్సరం ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని మసీద్‌ల నిర్మాణం కోసం వేగేశన ఫౌండేషన్ ద్వారా విరాళం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.5కే 20 లీటర్ల తాగునీరు ప్రతి ఇంటికి అందిస్తున్నారన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అల్లా ఎల్లవేళలా నరేంద్రవర్మకు అండగా ఉంటారని తెలిపారు. ఆయన మంచి మనసున్న మారాజు అని అన్నారు. రాబోయే రోజుల్లో ముస్లిములందరూ ఆయనకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ బాజీ, మండల కన్వీనర్ ఏపూరి భూపతిరావు, మాజీ జెడ్పిటిసి గుంపుల కన్నయ్య, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, వసంతరెడ్డి, గపూర్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

పాత పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం విధానాన్ని అమలు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు అన్నారు. ఆదివారం యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం బాపట్ల ఎమ్మెస్సార్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు రెగ్యులర్ చేయాలన్నారు. విద్యుత్ సంస్థలను పరిరక్షించుకునే దిశగా యూనియన్ గురుతర బాధ్యత వహించాలన్నారు. పిఆర్‌సి కాంట్రాక్ట్ కార్మికులకు గ్రేడులు వర్తింపచేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పని నిబంధనలు పాటించకపోవడం వల్ల ఓఅండ్ఎం అకౌంట్స్ సిబ్బంది ఒత్తిడికిలోనై ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ప్రమాదానికి గురై, అనారోగ్యం పాలైన లైన్‌మేన్‌లను విద్యుత్ సబ్‌స్టేషన్లలో విధులకు వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఆ పనులను కాంట్రాక్టర్లకు కట్టపెట్టాలని విద్యుత్ సంస్థలు యోచించడం అన్యాయమన్నారు. విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఎన్నికలు నిర్వహించి ఆయా కార్మిక సంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్నారు. గ్రేడ్-2 జూనియర్ లైన్ మెన్ సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖలో పనిచేసే కార్మికులకు మెడికల్ కార్డులు అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల ఒకటిన జీతాలు, పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పిఆర్‌సి వర్తింపజేసి యాజమాన్యంతో పిఆర్‌సిపై చర్చల్లో ప్రతిసంఘం నాయకులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖలో కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో విద్యుత్ ఎంప్లాయీస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరసింగరావు

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-బాపట్ల

విద్య, వైద్యానికి చేయూతతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా వేగేశన ఫౌండేషన్ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజానీకానికి మరింత చేరువై ప్రజాభిమానం పొందుతుందని వేగేశన ఫౌండేషన్ చైర్మన్ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల టౌన్ హాలులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రధానంగా నియోజకవర్గంలో నిరు పేదలకు కంటిచూపు సమస్యలపై వైద్య పరీక్షలు ఉచితంగా అందించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కంటి శుక్లాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఫౌండేషన్ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిబిరం ఏర్పాట్లను నరేంద్రవర్మ స్వయంగా పర్యవేక్షించారు. నేత్ర పరీక్షలకు విచ్చేసిన వారికి స్వయంగా దగ్గరుండి కంటి పరీక్షలు చేయించారు.



నేత్ర వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న నరేంద్రవర్మ

ఫౌండేషన్ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు

వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. నీటి ఎద్దడి అధికంగా ఉన్న తీరప్రాంత గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు పెట్టి ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. చినకాకాని ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఫౌండేషన్ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నేత్ర పరీక్షల్లో శుక్లాలు ఉన్నవారికి ఫౌండేషన్ ద్వారా ఉచిత రవాణా భోజన సదుపాయాలు కల్పించి ఎన్నారై ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స ద్వారా శుక్లాలు తొలగిస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి తిరిగి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేస్తామని నరేంద్ర వర్మ తెలిపారు. శిబిరంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఎన్నారై ఆస్పత్రి నేత్ర విభాగం వైద్యులు పాల్గొన్నారు.



గొడుగులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు

చేతివృత్తుల వారికి గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల

పగటి ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో పట్టణంలో పాదరక్షలు కుట్టేవారిని, ఫుట్‌పాత్‌పై పాదరక్షలు అమ్మే వారిని కొంతమేర ఎండ బారి నుంచి కాపాడటానికి లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ సహకారంతో ఆదివారం గొడుగులు పంపిణీ చేశారు. ప్రధానంగా పట్టణంలో రథం బజారులో ఫుట్‌పాత్‌పై చేతివృత్తులు, చిన్నపాటి వ్యాపారాలు చేసుకుని జీవించే అనిల్, కమలాకర్, సైమన్, అమీర్ లకు ఎండ నుంచి కొంతమేర ఉపశమనం కలిగించేందుకు ఈ గొడుగులు పంపిణీ చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ పూర్వ అధ్యక్షులు బూర్గుల సంగమేశ్వర శాస్త్రి, గోపాలం రఘుపతిరావు, కోశాధికారి వంకాయలపాటి హరిబాబు, తోడేటి రజనీకాంత్ పాల్గొన్నారు.



ముస్లిములతో కోన రఘుపతి

ఇఫ్తార్ విందులో కోన రఘుపతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో ముస్లిములకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఆదివారం పట్టణంలోని ఇస్లాంపేట పెద్ద మసీదులో ఇఫ్తార్ విందులో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొన్నారు. ముస్లిములతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. సమావేశంలో బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, ప్రముఖ వైద్యులు హుక్, ముస్లిములు పాల్గొన్నారు.



ప్రచారభేరి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులు

ప్రచార భేరి పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి సుందరయ్య భవనంలో సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు జరిగే ప్రచార బేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కరపత్రం వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పాల్గొని మాట్లాడుతూ బిజెపి నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపాలని దేశాన్ని కాపాడుకోవాలని జరిగే ప్రచారభేరిలో భాగంగా నేటి సాయంత్రం 4 గంటలకు అద్దంకి అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రచారం ప్రారంభం చేసి అద్దంకి పట్టణంలో అనేక ప్రదేశాలలో ప్రచారం జరుగుతుందని 6 గంటలకు అద్దంకి బస్టాండ్ దగ్గర ముగింపు సభ జరుగుతుందని పట్టణంలోని మేధావులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు. సిపిఐ అద్దంకి మండలం నాయకులు కెఎల్‌డి ప్రసాద్, సిపిఎం మండల నాయకులు గుంజి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో బూచేపల్లి

ప్రజలంతా సంతోషంగా ఉన్నారు..

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో వున్నారని, మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డే కావాలని కోరుకుంటున్నారని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని మూడో వార్డులో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భీమన వెంకట రావు, ఛైర్మన్ చల్లా అంకులు, వైస్ ఛైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు కాజా, వెంకటరావు,అయ్యపురెడ్డి, ప్రమీల, కన్వీనర్ మంచా హరికృష్ణ పాల్గొన్నారు.

పాతపాడులో..

కొనకనమిట్ల: మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి సారథ్యంలో కొనకనమిట్ల మండలం, పాతపాడు గ్రామంలో 'జగనన్న నువ్వే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ, దొంతిరెడ్డి పెద్దరామిరెడ్డి పాల్గొన్నారు.

మండలంలోని పెదారికట్ల గ్రామంలో జగనన్న నువ్వే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బాపతి నాగిరెడ్డి పాల్గొన్నారు.

సాగర్ జలాల రాకతో మరింత అభివృద్ధి

ప్రజాశక్తి-పొదిలి

దశాబ్దాల కాలంగా పొదిలిప్రాంత ప్రజలు ఆశిస్తున్న పెద్ద చెరువుకు సాగర్ జలాల మళ్లింపుతో భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కృషి చేసిందని మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కంభాలపాడు గ్రామంలో 'జగనన్న నీవే మాభవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కంభాలపాడు మాజీ సర్పంచ్ పులగొర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజాసంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి మండల జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి తెలియజేశారు. కనిగిరి మండలం వంగపాడు పంచాయతీలో జగనన్నా నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.కార్యక్రమంలో వంగపాడు, కృష్ణాపురం సర్పంచ్‌లు రావులపల్లి తిరుపతయ్య, నరాల వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు సిద్దారెడ్డి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న నూనె అంకమ్మరావు

'మట్టిబండి' పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో కామ్రేడ్ జి.ఆర్. కె-పోలవరపు సాంస్కృతిక సమితి-ఫోటో ఇండియా వారి సంయుక్త నిర్వహణలో భాషావిభూషణ డా.నాగభైరవ ఆదినారాయణ రచించిన 'మట్టి బండి' పుస్తక పరిచయ సభ ఆదివారం జరిగింది. ఈ పుస్తకంపై డాక్టర్ గుమ్మా సాంబశివరావు సుదీర్ఘమైన సమీక్ష చేశారు. సభకు డా.జి.వి.పూర్ణచందు అధ్యక్షత వహించగా, ఫోటో ఇండియా నిర్వాహకులు డా.తమ్మా శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా, గుత్తికొండ సుబ్బారావు, తేళ్ళ అరుణ, డా.యమ్.ప్రభాకర్, డా.వి.సింగారావు , డా.నూనె అంకమ్మరావు, నెమ్మాని సీతారామమూర్తి అతిథులుగా పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు

ఉద్యోగ భద్రత కల్పించాలి

- పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలి
- మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన



మాట్లాడుతున్న కల్పన

ప్రజాశక్తి-మార్కాపురం

మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.కల్పన డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా నాల్గవ మహాసభ స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచని ఫలితంగా కార్మికులు నష్టాల్లోకి వెళుతున్నారన్నారు. ప్రభుత్వం బిల్లు సకాలంలో చెల్లించని కారణంగా అప్పుగా తెచ్చిన సరుకుకు వడ్డీ కూడా చెల్లించాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల కడుపు నింపుతున్న మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు అప్పులతో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాలేజి విద్యార్థులకు వండి పెట్టిన కార్మికులకు బిల్లులు ఇవ్వాలన్నారు. కరోనా కాలంలో చిక్కీల బిల్లు నేటికీ ఇవ్వలేదన్నారు. చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులకు నగదు సాయం ప్రభుత్వం అందించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డి మహాసభ ప్రారంభోపన్యాసం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసం రూ. 10 వేలు వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పేరుతో రకరకాల మెనూ పెట్టిస్తూ... మెనూ చార్జీలు పెంచకపోవడం దారుణమన్నారు. ఒక్కో పిల్లవాడికి రూ. 20 ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 2003లో వంట పాత్రలు ఇచ్చారని, అవి పూర్తిగా పాడైపోయాయని, ప్రభుత్వం వెంటనే వంట పాత్రలు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన వర్కర్స్‌కి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ ఎపి మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలకు మద్దతుగా నిలుస్తామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, ఉపాధ్యక్షులు పి.రూబేన్, మాలకొండయ్య తదితరులు ప్రసంగించారు. ఈ మహాసభలో మధ్యాహ్న భోజనం పథకం నాయకులు సుబ్బలక్ష్మి, మాణిక్యమ్మ, స్వాతి, రత్నమ్మ, పుల్లమ్మ, బాలనాగమ్మ, ఎం.రామిరెడ్డి, కొండమ్మ, దానమ్మ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలో ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద నూర్బాష మహిళలకు చీరలు, రంజాన్ ఫిత్రా రేషన్ కిట్స్ ఆదివారం పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పండగ పూట పేదలు సంతోషంగా రంజాన్ పండగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పేదలైన 25 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో దండు హుస్సేనయ్య, నంద్యాల ఖాదర్ బాషా, దూదేకుల దస్తగిరి, నంద్యాల బాబా ఖాదర్ పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాత శింగరాయకొండ రైల్వే గేట్ వద్ద

అండర్‌పాస్ నిర్మించాలని నిరసన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ఆర్ఎస్ రైల్వే గేట్ మూసి వేసి మూడో లైన్ వేయడంతో పాత శింగరాయకొండ గ్రామ పంచాయతీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదివారం గ్రామస్తులు గేటు దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడో లైన్ వేయడం ప్రారంభం నుండి ప్రజలు తమ నిరసనను రైల్వే అధికారులకు తెలియజేస్తూనే ఉన్నారు. ఈ గ్రామ పంచాయతీ రైల్వే లైన్‌కి ఇరువైపులా ఉంటుంది. ప్రజలు, పశువులు రాకపోకలు సాగించేందుకు గేట్ ఏర్పాటు చేశారు. శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో మోత కావులకు ఈ గేట్ ఎంతో అనువైనది. కానీ మూడవ లైన్ వేయడం ద్వారా రైల్వే అధికారులు ఈ గేట్ ను మూసివేశారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పురాతన కాలం నుండి ఉన్న రైల్వే గేట్‌ను మూసి వేసిన రైల్వే అధికారులు ప్రత్యామ్నాయం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ ప్రదేశంలో మూసి వేసిన రైల్వే గేట్‌కి ప్రత్యామ్నాయంగా పాత గేట్ వద్ద అండర్ పాస్ ఏర్పాటుచేయాలని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ పాత సింగరాయకొండ పంచాయతి ప్రజలు మూకుమ్మడిగా రైల్వే గేట్ వద్దకి వచ్చి నిరసన తెలిపారు. ఈ ప్రాంతం లో రైల్వే అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. రైల్వే అధికారులు తమ న్యాయమైన డిమాండ్ పై సానుకూలంగా స్పందించి న్యాయం చెయ్యాలని కోరారు. ఆటు పాత శింగరాయకొండ గ్రామస్తులు ఇటు అయ్యప్ప నగర్ గ్రామస్తులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైల్వే అధికారులను వేడుకున్నారు. రైల్వే గేటు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి. అక్కడ పట్టాలపై అటు-ఇటు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అయితే ఆ సమయంలో ఎలాంటి రైలు లేకపోవడంతో ఇబ్బందులు లేకుండా పోయింది. పాత సింగరాయకొండ గ్రామపంచాయతీలోని జనం ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఛైర్మన్ పాముర్తి మాధవరావు కార్యదర్శి పి కష్ణవేణి కూడా ఇప్పటికే రైల్వే అధికారులకు లేఖ రాయడం జరిగింది. గేటును పునరుద్ధరించాలని లేనిపక్షంలో ప్రత్యామ్నం మార్గం చూపాలని రైల్వే అధికారులకు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. గతంలో ఇలాగే నిరసన కార్యక్రమాలు చేపట్టి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని కలసి వినతి పత్రం ఇచ్చినప్పటికీ రైల్వే అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు వాళ్లు తెలిపారు.



పట్టాల మీద నిరసన తెలుపుతున్న జనం



వార్షికోత్సవంలో పాల్గొన్న బొడ్డు వెంకటేశ్వరరావు

'శ్రీ విద్యానికేతన్'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ శ్రీ విద్యానికేతన్ హైస్కూల్లో ఆదివారం నాడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నాగపూర్ ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వార్షికోత్సవ సభలో మాట్లాడారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ముందుకు సాగితే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వివరించారు. 10వ తరగతి నుంచి బాగా కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాన్ని చేరుకోవచ్చన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి శివన్నారాయణ మాట్లాడుతూ 21 సంవత్సరాల నుంచి ఈ పాఠశాల మంచి గుర్తింపుతో ముందుకు వెళుతుందని, భవిష్యత్తులో అదే విధంగా ముందుకు వెళ్లాలని వివరించారు. పాఠశాల డైరెక్టర్ సైకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలను ఆదరిస్తున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీలతో అలరింపజేశారు. పాఠశాలకు వచ్చిన ముఖ్యఅతిథులను ఘనంగా సత్కరించారు.

బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.15 లక్షలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో వివిధ రకాలుగా వచ్చిన ఆదాయాన్ని ఆదివారం లెక్కించారు. మొత్తం రూ.15,72,917 వచ్చింది. కళ్యాణ చదివింపుల ద్వారా రూ.5,14,377, ఉత్సవ ఉభయదాతల ద్వారా రూ.1,22,250, దర్శనం, పూజా టిక్కెట్ల ద్వారా రూ.2,36,475, హుండీల ద్వారా రూ.6,99,815 వచ్చినట్లు ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ పెనుగొండ కేశవరావు, కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

సన్నపురెడ్డి అంజిరెడ్డికి తెలుగురత్న అవార్డు

ప్రజాశక్తి-దరిశి



అవార్డు అందుకుంటున్న అంజిరెడ్డి

తాళ్ళూరు మండలం బొద్దికూరపాడు గ్రామానికి చెందిన యుటిఎఫ్ నేత సన్నపురెడ్డి అంజిరెడ్డి తెలుగు రత్న అవార్డును ఆదివారం విజయవాడలో జరిగిన సుమ్మనపల్లి కళాక్షేత్రంలో అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఆఫ్రికా వారు నిర్వహించిన ఉగాది సంబరాలలో విద్యారంగంలో తెలుగు అవార్డును సన్నపురెడ్డి అంజిరెడ్డికి దక్కింది. దరిశి మండల యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మీనిగ శ్రీను, కాశిం, తాళ్ళూరు మండల కార్యదర్శి కోటయ్యలు అంజిరెడ్డిని అభినందనలు తెలిపారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన 'వరికూటి'

ప్రజాశక్తి-దరిశి

దరిశి నియోజకవర్గ జనసేన నాయకులు మరియు జిల్లా జనసేనపార్టీ లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు హైదరాబాదులో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో నాదెండ్ల మనోహర్ నివాసంలో ఆదివారం నాగరాజు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఘనంగా పోలేరమ్మ కొలుపులు

ప్రజాశక్తి-దరిశి

తాళ్ళూరు పంచాయితీలో కొత్తపాలెంలో ఘనంగా పోలేరమ్మ కొలుపులు ఆదివారం జరిగాయి. గ్రామంలోని మహిళలు బోనాలతో వెళ్లి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. తాళ్ళూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేశారు.



హైకోర్టు జడ్జి మన్మథరావుకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పి


హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎస్పి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

హైకోర్టు న్యాయమూర్తి మరియు ప్రకాశంజిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె.మన్మథరావు ఆదివారం ఒంగోలుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మల్లికగర్గ్ ఆయనను ఎన్ఎస్పి అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చీమకుర్తి సొసైటీ అధ్యక్షునిగా ఓబులరెడ్డి

ప్రజాశక్తి-చీమకుర్తి



ఓబులరెడ్డిని సత్కరిస్తున్న వెంకటరెడ్డి

చీమకుర్తి విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా గోపి రెడ్డి ఓబులరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఆయన సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షునిగా నియమించిన ఎమ్మెల్యే టిజెఆర్‌సుధాకరబాబు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు నిప్పట్లపాడు ఎంపిటిసి సభ్యులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కె.శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'సత్రం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు..'

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం వద్ద ఉన్న వేమారెడ్డి అన్నదాన సత్రం అభివద్ధికి అటవీశాఖ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని సత్రం అధ్యక్షులు పగిడి సుధాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్రం అభివద్ధికి దాతలు సహకరిస్తున్నారని, సత్రం ముందుభాగాన వంట తయారుచేసే షెడ్ ఏర్పాటుకు ఒక దాత రేకులు ఇచ్చారని, షెడ్డు నిర్మాణం చేయవద్దంటూ అటవీశాఖ అధికారులు ఆక్షేపణ చేయగా దాత ఇచ్చిన రేకులు అలానే పక్కనపడి ఉన్నాయన్నారు. మహిళల బాత్రూములు, తాగునీరు బోరు నిర్మాణం కోసం అటవీశాఖ అధికారులను అనేక సార్లు కలసి, విన్నవించినా అనుమతి ఇవ్వకుండా భక్తుల అసౌకర్యానికి కారణం అవుతున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్ర నిర్మాణానికి అనుమతులు ఇచ్చి అన్నదాన సత్ర అభివద్ధికి సహకరించాలని కోరారు.



ఎన్నికైన మండల కమిటీ సభ్యులు

కెవిపిఎస్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమంతునిపాడు మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు సంఘం సీనియర్ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. మండల కమిటీ అధ్యక్షులుగా కొండేపోగు రాబర్ట్, కార్యదర్శిగా కత్తిఏబు, ఉపాధ్యక్షులుగా బేతం ఎస్కేలు, సహాయ కార్యదర్శిగా పరిస్థితి ఇర్మియా, ట్రెజరర్‌గా చలికినీడి ఎన్నోషోతోపాటు కమిటీ సభ్యులుగా బేతం బాలు, వెంకటేశ్వర్లు, జె.నాని, వేసేపోగు నానిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ముదిరిన ఆర్చి నిర్మాణ వివాదం

- భారీగా మొహరించిన పోలీసులు
- అంబేడ్కర్, జగ్జీవన్‌రావ్ విగ్రహాల వద్ద ఎస్సీల రాస్తారోకో

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయేలుపేట ఆర్చి నిర్మాణం వివాదం ముదిరింది. ఆదివారం ఆర్చి వద్ద పోలీసులు భారీగా మొహరించారు. దీంతో ఇజ్రాయేలుపేట ఎస్సీలు యర్రగొండపాలెంలోని 565 జాతీయ రహదారిపై అంబేద్కర్ బొమ్మ, బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాల ఎదుట రాస్తారోకో చేశారు. ఎస్సీలకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్‌లో ఆర్చి నిర్మాణాన్ని అడ్డుకున్న పెత్తందారులపై ఫిర్యాదు చేశారు.

యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డుకు ఆనుకొని ఇజ్రాయేలుపేటకు వెళ్లేందుకు ప్రధాన రహదారి ఉంది. దీంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రధాన రహదారిలో ఇజ్రాయేలుపేట అనే పేరుతో ఆర్చి నిర్మించుకునేందుకు పిల్లర్లు వేశారు. ఆ పనులను అప్పట్లోనే మధ్యలోనే ఆపేశారు. అయితే తిరిగి అర్చి నిర్మించుకునేందుకు ఇజ్రాయేలుపేట ఎస్సీలు పనులు ప్రారంభించారు. కాగా ఆ ప్రాంతంలో గల కొందరు పెత్తందారులు మీరు ఆర్చి నిర్మించుకోవాలంటే ఇజ్రాయేలుపేట చర్చి దగ్గర నిర్మించుకోవాలని, ప్రధాన రహదారి దగ్గర నిర్మించుకోవటానికి వీలు లేదంటూ అడ్డుకున్నారు. దీంతో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం అక్కడకు వచ్చి ఆర్చి నిర్మించే స్థలాన్ని పరిశీలించారు.



రాస్తారోకో చేస్తున్న ఎస్సీలతో మాట్లాడుతున్న పోలీసులు

మాట్లాడుకున్న తర్వాత నిర్మాణం చేసుకోవాలని, అప్పటి దాకా నిర్మాణాన్ని ఆపాలని చెప్పారు. దీంతో శనివారం నిర్మాణ పనులను నిలిపివేశారు. ఆదివారం చర్చిలో ప్రార్థనల అనంతరం తిరిగి పనులు ప్రారంభించుకుందామనే సమయానికి నిర్మాణం చేసే స్థలం వద్దకు భారీ సంఖ్యలో పోలీసులు మొహరించారు. దీంతో ఇజ్రాయేలుపేట వాసులు ఇక్కడ ఘర్షణేం జరగలేదు కదా.. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారంటూ మదనపడ్డారు. ఇజ్రాయేలుపేట ఎస్సీలంతా ఏకమై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆర్చి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత 565 జాతీయ రహదారిపై అంబేద్కర్ బొమ్మ, బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద రాస్తారోకో చేసి.. నిరసన వ్యక్తం చేశారు. ఆర్చి నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో సిఐ మారుతీకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఇజ్రాయేలుపేట ఎస్సీలకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు.

వచ్చే నెలలో బీసీ భవన్‌కు శంకుస్థాపన

అబినందన సభలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతంలో బిసి జనాభాకు ఉపయోగపడేలా మార్కాపురం కేంద్రంగా బిసి భవన్ నిర్మాణానికి వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేత బిసి భవన్ మంజూరు చేయించిన సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కృషిని అభినందిస్తూ... స్థానిక సాయి ఫంక్షన్ హాలులో బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎల్పీ యాదవ్ అధ్యక్షతన ఆదివారం నిర్వంహిచిన అభినందన సభలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బిపి మండల్ విగ్రహం కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళికృష్ణ మాట్లాడుతూ బిసి భవన్ ఏర్పాటు వలన ఆయా వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలీభేగ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాడుతున్న నాయకుడు ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్పి యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన మార్కాపురంలో బీసీ వర్గాల విన్నపం మేరకు ముఖ్యమంత్రి చేత బీసీ భవన్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి బీసీలందరూ రుణపడి ఉంటారని అన్నారు. బీసీ భవన్ నిర్మాణ పనులు కూడా త్వరలో చేపట్టి పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని అభినందిస్తున్న సంఘం నాయకులు

ఉద్యోగాల పేరుతో

మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్పి మల్లికగర్గ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్ట్‌టైం ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో జిరిగే మోసాల పట్ల నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖాళీ సమయాలలో పనిచేసి.. అదనపు ఆదాయం ఆర్జించమంటూ అన్‌లైన్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల కు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగాలిప్పిస్తామని ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాలని నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కొందరైతే ఏకంగా ఫేక్ ఇంటర్వూలు నిర్వహించి ప్రాంగణ ఎంపికలు చేసేలా నటించి సొమ్ము అందగానే పత్తా లేకుండా వెళుతున్నారని, అటువంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరుద్యోగులు జాబ్ పోర్టల్స్‌లో రెజ్యూమ్ లు అప్‌లోడ్ చేస్తుంటారని, అదే అదనుగా సైబర్ నేరగాళ్ళు అందులో వివరాలను సేకరించి తరచూ ఫోన్‌లు చేస్తూ రిజిస్ట్రేషన్ పేరిట తమ సొంత ఖాతాలో డబ్బులు వేయించుకుంటూ మోసాలకు పాల్పడుతుంటారని, అటువంటి డబ్బు తిరిగిరాదని తెలిపారు. ఎవరైనా ఇలా మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

'శ్రీరామ్' ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని మడనూరులో ఒంగోలులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీస్పెషాలిటీ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఒంగోలు శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ అండ్ ఒకేషనల్ కాలేజి మరియు మడనూరు గ్రామ పెద్దలు, కాపులు, నాయకుల సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 450 మంది రోగులకు ఉచితంగా వైద్యసేవలందించి.. మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ సానల ధీరజ్‌బాబు.. తదితర వైద్యులు వైద్యసేవలందించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం యర్రగొండపాలెం అగ్ని మాపక కేంద్రం ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో గల ఎన్జీవో కాలనీ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అగ్ని మాసక కేంద్రాధికారి బి హరీష్, సిబ్బంది కాశీ విశ్వనాథం, వెంకటేశ్వర్లు, రవిబాబు, పీరావలి, వెంకటేశ్వర్లు, తార్యా నాయక్, రాంజీ నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పెద్దదోర్నాల సుందరయ్య కాలనీలో వంటగ్యాస్ సిలిండర్ ప్రమాదాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ ప్రమాదాలపై కూడా పలు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి విలియం, సిబ్బంది రవి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రమేష్, బ్రహ్మం, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

టంగుటూరు: వంటగ్యాస్ వినియోగం సమయంలో మహిళలు ఎంతో జాగ్రత్తలతో వ్యవహరించాలని టంగుటూరు అగ్నిమాపక శాఖ అధికారి ఆనం రమణారెడ్డి సూచించారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా ఆదివారం టంగుటూరులోని పలు నివాస ప్రాంతాలకు వెళ్లిన ఫైర్ అధికారులు గ్యాస్ వినియోగంపై మహిళల ఎదుట డెమో నిర్వహించారు. కార్యక్రమంలో డిఎల్ఓపిలు పాల్గొన్నారు.

సాయం చేయాలనే తపన అభినందనీయం

ప్రజాశక్తి-పొదిలి

పేదలకు ఏదోవిధంగా సహాయం చేయాలనే తపన ఉండటం అభినందనీయమని పొదిలి, మర్రిపూడి మండల విద్యాశాఖ అధికారులు ఎం.శ్రీనివాసరెడ్డి, ఇవి రంగయ్య అన్నారు. ఆదివారం పొదిలి పట్టణంలో రంజాన్ మాసం సందర్భంగా హాబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యం.కరీముల్లాబేగ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం విశ్వనాథపురంలో తన నివాసం దగ్గర సుమారు 2 లక్షల వ్యయంతో 150 మంది పేదలకు 25 కేజీల బియ్యం బస్తా, కేజీ చింతపండు చొప్పున రంజాన్ కానుకగా అందించారు. కార్యక్రమంలో జానవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, ముస్లిం మత పెద్ద మౌలానా, న్యాయవాది షబ్బీర్, యుటీఎఫ్ నాయకులు షేక్ అబ్దుల్ హై, రిటైర్డ్ ఉపాధ్యాయులు మూసాజానీ పాల్గొన్నారు.

శంకర విజేంద్ర సరస్వతిని కలిసిన బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి



విజేంద్ర సరస్వతితో మాట్లాడుతున్న వెంకాయమ్మ

కంచికామ కోటి పీఠాధిపతి శంకర విజేంద్ర సరస్వతిని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. రామతీర్థం మోక్షరాలింగేశ్వరస్వామి దేవస్థానం వంశపారంపర్య ధర్మకం, స్వాతి గ్రానైట్ అధినేత గూడరామోహ్మనరావు శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో విజేంద్రసరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్త గూడ రామ్మోహనరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యుదయవాది కందుకూరికి నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

సమాజంలో దురాచారాలను రూపుమాపి మహిళాభ్యుదయం కోసం ఉద్యమించిన వారిలో కందుకూరి వీరేశలింగం పంతులు ప్రముఖులని సాహితీ భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. ఆదివారం కందుకూరి వీరేశలింగం పంతులు 176వ జయంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో కందుకూరి చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్లు అర్పించారు. వర్మ మాట్లాడుతూ మహిళల్లో విద్యాభివృద్ధికి, బాల్య వివాహ నిరోధానికి, వితంతు పునర్వివాహానికి నాటి సమాజం ఎంతగా దూషించిన ద్వేషించిన ఏమాత్రం వెనకడుగు వేయక నిరంతర పోరాటం చేసిన త్యాగధనులు కందుకూరి వీరేశలింగం అన్నారు. 130 పైచిలుకు రచనలు చేశారన్నారు. కందుకూరి సామాజిక రుగ్మతలు దూరం చేయటానికి బ్రహ్మ సమాజం, హితకారిణి సమాజం వంటి సంస్థలు స్థాపించారన్నారు. తెలుగులో తొలి నవలగా ప్రసిద్ధి చెందిన రాజశేఖర చరిత్రను రచించారు. వివేకవర్ధిని, హాస్య సంజీవిని పత్రికలను కందుకూరి స్థాపించారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మక్రి మాల్యాద్రి, ప్రముఖ నటులు మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ నాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా బానిసలుగా బతుకుతున్న స్త్రీలలో ఆత్మవిశ్వాసాన్ని స్వయం సమృద్ధిని వీరేశలింగం నెలకొల్పా రన్నారు. తొలిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో సాంఘిక నాటక సమాజాన్ని నెలకొల్పి వ్యవహారిక ధర్మబోధిని, చమత్కార రత్నావళి వంటి నాటకాలు రచించి దర్శకత్వాన్ని వహించి ప్రదర్శించారన్నారు. కార్యక్రమంలో ఆదం షఫీ, ఎం జాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళి, రాధాకృష్ణమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


కందుకూరి వీరేశలింగం పంతులుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-రేపల్లె

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి వై సాంబశివరావు ఆధ్వర్యంలో రాధాకృష్ణ పేరడైజ్ అపార్ట్మెంట్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. వివిధ రకాల అగ్ని ప్రమాదాలు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు, ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రమాదం జరిగినప్పుడు వివిధ రకాల పరికరాల వాడకం పై అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ అయినప్పుడు భయపడకుండా దుప్పటిని తడిపి సిలిండర్ చుట్టూ కప్పి ఆర్పే ప్రయత్నం చేయాలని అగ్నిమాపక అధికారి అవగాహన కల్పించారు. ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తర్వాత సంబంధిత ఫైర్‌ను ఆర్పడానికి ప్రయత్నించాలని తెలిపారు. విద్యుత్ ప్రవహి స్తున్న వైర్లపై అత్యవసర పరిస్థితులలో కార్బన్ డయాక్సైడ్ ఎక్స్‌టింగుషర్ ఉపయోగించాలని, ఫైర్ ఇవాక్యుయేషన్ డ్రిల్లును ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలని, పరిసరాల శుభ్రతను పాటిస్తూ ఆవరణలో చెత్తాచెదారం పోగు పడకుండా చూడాలని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101కి కాల్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది


అన్న క్యాంటిన్‌లో భోజనం వడ్డిస్తున్న నరేంద్రవర్మ

బాపట్లలో అన్న దానం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లకు చెందిన చంద్ర వీరస్వామి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ సహకారంతో ఆదివారం 350 మంది పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బాపట్ల టిడిపి కార్యాలయంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్ 168వ రోజుకు చేరింది. ఆదివారం పేదల ఆకలి తీర్చే ఇంత బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్రవర్మ చిరు సత్కారం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, దాతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఎజెండా

నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలే ప్రధాన ఎజెండాగా కృషి చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా శాఖ నూతన అధ్యక్షులు చంద్రకుమార్ అన్నారు.

ఆదివారం బాపట్లలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బాపట్ల జిల్లా సంఘం అడహాక్ కమిటీ సమావేశంలో చంద్రకుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సంఘం పోరాటం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా చంద్రకుమార్ తోపాటు జిల్లా కార్యదర్శిగా రోశయ్య, జిల్లా గౌరవ సహాయ అధ్యక్షులుగా బి ఓంకార్, జిల్లా కార్యవర్గం ఎంపికయ్యింది. సంఘం జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటుకు రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నాగసాయి, గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వరకుమార్ తదితరులు హాజరయ్యారు.


నీటి శుద్ధి యంత్రం అందజేస్తున్న దాతలు

నీటిశుద్ధి యంత్రం బహూకరణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు(కొల్లూరు): కొల్లూరులోని శాఖ గ్రంథాలయంలో ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి మట్ట ఝాన్సీరాణి జ్ఞాపకార్థం ఆమె జయంతిని పురస్కరించుకుని సోదరుడు మట్టా దుర్గా ప్రసాద్ ఆదివారం తాగునీటి శుద్ధియంత్రం‌ను బహూకరించారు. ఈ కార్యక్రమా నికి ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ బత్తుల దేవానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు కోసం రీడర్స్ ఆన్ డిమాండ్ నోట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసిన బుక్స్‌ను లైబ్రేరియన్ వెంటనే తెప్పించే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గ్రంథాలయంలో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలని జెడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, వైసిపి నాయకులు కమ్మెల సాంబశివరావును కోరారు. దీంతో స్పందించిన వారు నెల రోజుల లోగా మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం చైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సీనియర్ సహాయకులు ఎం సీతారామయ్య, లైబ్రేరియన్ వై రాంబాబు తదితరులు ఉన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

పెదపులివర్రులో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెదపులివర్రు గ్రామంలో ఆదివారం పేస్ సొసైటీ, సందీప్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సచివాలయంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నీలా ఉషారాణి ప్రారంభించారు. పెదపులివర్రుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి సొసైటీ ఆధ్వర్యంలో తక్కువ ధరలకు కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేస్ సొసైటీ సెక్రెటరీ పారుపల్లి రమేష్, హెల్ప్ డబుల్ యుఎస్ అధ్యక్షులు బి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, విఆర్ఓ వెంకటేశ్వరరావు, నాయకులు రమేష్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండల పరిధిలోని బల్లికురవ గ్రామంలో ఆదివారం ఆర్ఎంపి డాక్టర్ తోట వెంకట నరసయ్య ఆధ్వర్యంలో గుంటూరు శ్రావణి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ద్వారా 80 మందికి షుగరు, బిపి, గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వీరిలో 20 మందిని వివిధ రకాల వైద్య పరీక్షలకు హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ వ్యాధులబారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేడు గుండె జబ్బులు అధికంగా ఉన్నందువల్ల ప్రతిరోజూ వ్యాయామంతో పాటు పౌష్టికాహారం, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం ద్వారా జబ్బులకు దూరంగా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోసాని శ్రీనివాసరావు, డాక్టర్ సీతారామాంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-పిట్లలవాని పాలెం: ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలో నీటి సమస్యను సర్పంచి పరిష్కరించారు. సర్పంచ్ కుంరం అనూష ప్రసన్న ఖాజీపాలెం హైస్కూల్ పక్కనే కొత్తగా బోర్లు వేయించి మోటార్లను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో మంచినీటికి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్న సర్పంచ్ అనూష ప్రసన్నకు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవేందర్‌రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 3వ రోజు కొణిజేటి గుప్తా పారడైజ్ అపార్ట్‌మెంట్‌లో డెమో నిర్వహించారు. అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదాలు, గృహాలలో గ్యాస్ సిలిండర్ లీక్ అయి ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలనే విషయమై ప్రదర్శన చేపట్టారు.

చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 21న రానున్న నేపథ్యంలో మాచర్ల రోడ్డులోని రాళ్లవాగు పక్కన గల ఖాళీ స్థలాన్ని బహిరంగ సభా వేదికకై ఆదివారం టిడిపి నేతలు పరిశీలించారు. చంద్రబాబు నాయుడు రాత్రి బస చేసేందుకు గానూ యర్రగొండపాలెం లోని వైష్ణవి ఫంక్షన్ హాలును పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, కొండెపి ఎమ్మెల్యే డోలి బాల వీరాంజనేయ స్వామి, యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

గిద్దలూరు: పట్టణంలో ఈ నెల 19న నారా చంద్రబాబు నాయుడు రానున్న సందర్భంగా జిల్లా టిడిపి నేతలు ఆదివారం పట్టణంలో పర్యటించారు. చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దామచర్ల జనార్ధన్

ఒంగోలు హైవేలోని సభా ప్రాంగణం ఏర్పాట్లను, మరియు పట్టణంలో జరిగే రోడ్ షో రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బీసి జనార్ధన్ రెడ్డి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు టిడిపి ఇంచార్జ్ బి.యన్.విజయ్ కుమార్, ఎమ్మెల్సీ సత్యనారాయణ పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించండి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. ఒంగోలు ఏఎంసి ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ హమాలీల యూనియన్ ప్రకాశం జిల్లా మహాసభ జిల్లా అధ్యక్షుడు బిందె ఆంజనేయులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రధానంగా కార్మికుల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా పేరుకు పోయి ఉన్నాయని, పిఎఫ్‌లో పేర్లు చేర్చటం లో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి మహేష్, తంబి శ్రీను, హమాలీ యూనియన్ నాయకులు శ్రీను, హమాలీలు


మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

పాల్గొన్నారు. అనంతరం జిల్లా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా కాలం సుబ్బారావు, జిల్లా అధ్యక్షులుగా బిందె ఆంజనేయులు కార్యదర్శిగా బత్తుల గోపి, కోశాధికారిగా పి.మల్లికార్జున రావు కోశాధికారి గా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి.శ్రీను, కాశయ్య, సహాయ కార్యదర్శులుగా వెంకట రెడ్డి, శేషయ్య, మురళి, మూలే శ్రీను మరో 21మందితో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.

ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తామంటే..

పూజ గదిలో అంటించమంటున్నారు..

- ప్రజల మనసుల్లోంచి జగన్‌ను ఎవరూ చెరపలేరు..
- 'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష స్పందన
- దేశంలోనే మెగా పీపుల్స్ సర్వే చేసిన పార్టీ తమదే..
- రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడి


మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని పలు గృహాలకు తాము అంటించిన స్టిక్కర్లను పీకేస్తామని, మా స్టిక్కర్ల స్థానంలో వారి స్టిక్కర్లు వేస్తామని ప్రతిపక్షాలు చెబుతున్నాయని, ఎవరెన్ని చేసినా ప్రజల మనసుల్లోంచి జగన్‌ను ఎవరూ చెరపలేరని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తామంటే తమ పూజ గదిలో అంటించమని ప్రజలు అడిగిన పరిస్థితులు కూడా ఉన్నాయని వివరించారు. ఆదివారం జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు జగన్‌ను వారి గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు. మా నమ్మకం నువ్వే జగన్, జననన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ నెల 20వ తేది వరకు కార్యక్రమం జరుగుతోందన్నారు. జిల్లాలో ఈపాటికే లక్షలాది గడపలకు వెళ్లి మెగా పీపుల్స్ సర్వే చేయడం జరిగిందన్నారు. గతంలో పాలన ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది...? సంక్షేమ పథకాల వల్ల మీకు ఉపయోగం ఉందా...? లేదా..? మేం తిరిగి అధికారంలోకి వస్తే ఇలాంటి సంక్షేమ పథకాలు కావాలా..? వద్దా...? జగన్‌ను ఆశీర్వదిస్తారా..? అనే ప్రశ్నలతో సాగిన సర్వేకు ప్రజలు ఎంతో ఉత్సాహంతో సమాధానాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి మెగా పీపుల్స్ సర్వే దేశంలోనే ఎక్కడా జరగలేదని వివరించారు. ఈ సర్వేను మరింత విస్తృతం చేయనున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నేరుగా డిబిటి ద్వారా నగదు బదిలీ చేయడం పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో ఈ సర్వే ద్వారా తాము తెసుకున్నామని, అవినీతి లేని సంక్షేమ పాలన పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల వద్దకు వెళ్లి వారికి ఏమేమి సంక్షేమ పథకాలు అందాయో ఆధార్ కార్డుతో సహా చెప్పగల ధైర్యం వైసిపికి ఉందన్నారు. తమ ప్రభుత్వ పాలన అంతా పారదర్శకంగా ఉన్నందునే ప్రజల్లోకి తాము ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని చెప్పారు. వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ మెగా పీపుల్స్ సర్వే, ఇంటింటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమంలో జిల్లాలో పార్టీ శ్రేణులు, గృహసారథులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. వారందరికీ ధన్యవా దాలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, రానున్న రోజుల్లో ప్రజల మద్దతు జగన్‌కు మరింత పెరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఎ-2019కి సవరణ చేయాలి

ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్


మాట్లాడుతున్న గంటెనపల్లి శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మోటార్ వెహికల్ చట్టం 2019కి సవరణ చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి తంబి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2019లో మోటార్ వెహికల్ చట్టం తీసుకువచ్చిందని, ఈ చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందడంతో రవాణా కార్మికుల జీవితాలలో పెనుమార్పులు జరిగాయన్నారు. రవాణా రంగం కుదేలవటానికి ఈ చట్టం తోడ్పడిందన్నారు. ప్రకాశం జిల్లాలో రవాణా కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరటానికి ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కమిటీ నిర్దిష్ట చర్యలు చేపడుతుందన్నారు. సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి రమేష్, ఏ.సుబ్బారావు, దమ్ము చెన్నకేశవులు, ఇ.శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో

వెలుగులు నింపటమే ధ్యేయం

డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి


వైద్యశిబిరాన్ని వచ్చిన వారితో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియ జేశారు. ఆదివారం కనిగిరి అమరావతిగ్రౌండ్‌లో ఆయన ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించగా ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. కనిగిరి నియోజకవర్గంలోని ఆరుమండలాలనుంచి భారీసంఖ్యలో వృద్ధులు తరలివచ్చి వైద్యశిబిరంలో పాల్గొన్నారు. గుంటూరు శంకర నేత్రాలయం వైద్యులు 901 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి 581 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేయటం జరిగింది. శస్త్ర చికిత్సకు ఎంపికైన వారిని ప్రత్యేక వాహనాల్లో విడతల వారిగా గుంటూరు శంకరనేత్రాలయంకు తరలించి శస్త్రచికిత్సలను నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పేదరికం కారణంగా కంటిచూపుకు దూరం అయి జీవితం అంధకారంలో మిగిలిపోకూడదనే ఉద్దేశంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు ఉచిత నేత్ర వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఉగ్ర అభిమానులు, టిడిపి కార్యకర్తలు, గుంటూరు శంకరనేత్రాలయం వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం అక్రమార్కులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్టానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ఉదయభాస్కర్ పేర్కొన్నారు. జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ నిత్యావసర వస్తువులు, ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమంగా బయటకు వెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వన్ నేషన్, వన్ రేషన్ కార్డుతో ప్రయోజనాలు ఉన్నాయని డిఎస్‌ఒ తెలియజేశారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను డిఎస్‌ఒ ప్రజాశక్తికి వివరించారు.

- ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టానికి చర్యలు
- వన్ నేషన్, వన్ రేషన్ కార్డుతో ప్రయోజనాలెన్నో..
- జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ్‌కుమార్



ముఖాముఖి

జిల్లాలో 6.55 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. 1392 చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం, కందిపప్పు, పంచదారను అందించటం జరుగుతోంది. ప్రధానంగా చౌకధరల దుకాణాల ద్వారా ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం కోసం ఇంటి వద్దకే సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

ఇంటి వద్దకే సరుకుల పంపిణీ

ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వృద్ధులు, రోగులు, రోజువారీ కూలీల కోసం ప్రభుత్వం స్పార్టెక్స్, ఇతర నిత్యవసర సరుకులను మొబైల్ వాహనాల ద్వారా లబ్ధిదారులకు అందించే విధానాన్ని 2021 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టింది. అన్నపూర్ణ (ఏపిపి) కార్డులు 40, అంత్యోదయ యోజన (ఏఎవై) కార్డులు 33,120, తెల్ల రేషన్ కార్డులు 6.55,856 ఉన్నాయి.జిల్లాలోని కార్డుదారులకు 385 ఎండియు వాహనాల ద్వారా 194 మెట్రిక్ టన్నుల బియ్యం, 344 మెట్రిక్ టన్నుల చక్కెర 655 మెట్రిక్ టన్నుల కందిపప్పు వింపిణీ చేస్తున్నాం.అంత్యోదయ అన్న యోజన కార్డుకు కిలో రూపాయికే (ఏఏపి) 15 కేజీలు, అన్నపూర్ణ కార్డు (ఏఏవై)కు 10 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డుకు కార్డులోని ఒక్కొక్క సభ్యునికి 5 కిలోల బియ్యం రూ.1కే అందిస్తున్నాం. కందిపప్పు కిలో రూ.67లు, పంచదార అర కిలో రూ.13.50, అన్నపూర్ణ, ఏఎవై కార్డులకు పంచదార కిలో రూ.17 చొప్పున కార్డుదారులకు పంపిణీ చేస్తున్నాం

బియ్యం అక్రమార్కులపై ప్రత్యేక దృష్టి

రేషన్ బియ్యం బయటకు తరలి పోకుండా ప్రత్యేక దృష్టి సారించాం. జిల్లా నలుమూలల, ఇతర జిల్లాల సరిహద్దుల వద్ద విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ డిటీలు, రెవెన్యూ, పోలీసు అధికారుల సహకారంతో తనిఖీలు ముమ్మరం చేశాం. గత ఏడాదిలో బియ్యం అక్రమంగా తరలిపోతున్న వాహనాలను స్వాధీనం చేసుకొని 6ఎ కేసులు నమోదు చేశాం. రానున్న కాలంలో నిఘాను మరింత పెంచి బియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు చేపడతాం.

వన్ నేషన్, వన్ రేషన్ కార్డు..

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన్ నేషన్, వన్ రేషన్ కార్డు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. దేశ ప్రజలు ఎవరైనా ఎక్కడ నుంచి అయినా రేషన్ పొందే అవకాశం ఈ పథకం కల్పిస్తోంది. జిల్లాలో చీమకుర్తి, మార్కాపురం, పొదిలి వంటి ప్రాంతాలలో వివిధ పనుల కోసం వలస వచ్చిన కార్మికులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాం. ఆయా ప్రాంతాలలో ఎండియు వాహనాల ద్వారా సరుకుల పంపిణీ జరుగుతోంది. రానున్న కాలంలో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తా..